**భారతదేశ గెజిట్, ఎక్స్ట్రార్డినరీ, పార్ట్ II, సెక్షన్ 3, సబ్ సెక్షన్ (i) లో ప్రచురించుటకు**

**భారత ప్రభుత్వము**

**ఆర్థిక మంత్రిత్వ శాఖ**

**ఆర్థిక వ్యవహారాల విభాగము**

న్యూఢిల్లీ, అక్టోబరు 06, 2017

**నోటిఫికేషన్**

**GSR – (E)** - ప్రభుత్వ సెక్యూరిటీస్ చట్టం 2006 (38 ఆఫ్ 2006) సెక్షన్ 3 లోని క్లాజు (iii) ద్వారా ఇచ్చిన అధికారాలను వినియోగించుకొని, కేంద్ర ప్రభుత్వం ఈ క్రింది పథకం అమలులోకి తీసుకు వచ్చింది.

**1. లఘు శీర్షిక మరియు ఆరంభం**

(i) ఈ పథకం 'సార్వభౌమ పసిడి బాండ్ పథకం' అని పిలువబడుతుంది.

(ii) పెట్టుబడిదారుడికి జారీ చేసిన బాండ్స్ పై ప్రతి వారంలో ఒక ప్రత్యేకమైన సిరీస్ సూచించబడి ఉంటుంది.

(ii) అధికారిక గెజిట్లో ప్రచురణ తేదీ నుండి ఇది అమల్లోకి వస్తుంది.

**2. నిర్వచనం**

ఈ పథకం, సందర్భం అవసరం లేకపోతే తప్ప;

a) "ఫారం" అంటే ఈ పథకానికి అనుబంధంగా ఉన్న రూపం;

బి) "రిసీవింగ్ ఆఫీసు" అంటే జాతీయ బ్యాంకులు, షెడ్యూల్డ్ ప్రైవేట్ బ్యాంకులు, షెడ్యూల్డ్ విదేశీ బ్యాంకులు (ఈ నోటిఫికేషన్ తో పాటు జతపర్చిన అనుబంధంలో పేర్కొన్న విధంగా), పోస్ట్ ఆఫీస్ (ఈ నోటిఫికేషన్ యొక్క అనుబంధం II లో పేర్కొన్నట్లు), స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (SHCIL) మరియు ఈ నోటిఫికేషన్ యొక్క అనుబంధం III లో పేర్కొన్న అధీకృత స్టాక్ ఎక్స్చేంజ్ లు

c) "స్టాక్ సర్టిఫికేట్" అనేది ప్రభుత్వ సెక్యూరిటీస్ యాక్ట్, 2006 లోని సెక్షన్ 3 ప్రకారం, భారత ప్రభుత్వపు స్టాక్ రూపంలో జారీ చేసే పసిడి బాండ్.

**3. పెట్టుబడి అర్హత**

ఈ పథకం క్రింద ట్రస్టులు, HUFలు, ఛారిటబుల్ ఇన్స్టిట్యూషన్, విశ్వవిద్యాలయం లేదా భారతదేశంలో నివసిస్తున్న ఒక వ్యక్తి, వ్యక్తిగతంగా వారి పేరు మీద లేక మైనర్ల తరఫున, లేక వేరే వ్యక్తితో సంయుక్తంగా), పసిడి బాండ్స్ కలిగి ఉండవచ్చు.

**వివరణ** - ఈ పేరా ప్రయోజనాల కోసం:

(i) “వ్యక్తి", విదేశీ మారక నిర్వహణ చట్టం, 1999 (42 ఆఫ్ 1999) సెక్షన్ 2 యొక్క నిబంధన (u) లో నిర్వచించిన, అదే అర్థాన్ని కలిగి ఉంటుంది.

(ii) "భారతదేశంలో నివసిస్తున్న వ్యక్తి" అనే పదం విదేశీ మారక నిర్వహణ చట్టం 1999, (Foreign Exchange Management Act, 1999) (1999 లో 42 ) సెక్షన్ 2 (u) తో కలిపి 2(v) లో ఇవ్వబడింది.

(iii) “ట్రస్ట్” అనగా, భారత ట్రస్ట్స్ చట్టం, 1882 (Indian Trusts Act, 1882) ప్రకారం కేంద్ర లేదా రాష్ట్ర చట్టం యొక్క నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయబడిన లేదా గుర్తింపు పొందినది, లేదా మతపరమైన, లేదా దాతృత్వ ప్రయోజనం కోసం స్థాపించిన ఒక ఆలయం, వక్ఫ్, సినాగోగ్, అజియారి, చర్చి, లేదా ఇతర మతపరమైన ఆరాధన, లేదా ఒక ధార్మిక లేదా ఏ ఇతర మత లేదా స్వచ్ఛంద ఎండోమెంట్ మరియు సమాజం, మతపరమైన లేదా స్వచ్ఛంద ప్రయోజనం కోసం లేదా రెండింటి కొరకు సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్ట్, 1860 క్రింద లేదా భారతదేశంలో అమలులో ఉన్న ఏ ఇతర చట్టం క్రింద ఐనా ఏర్పాటు / నమోదు చేయబడినది.

(iv) "చారిటబుల్ ఇన్స్టిట్యూషన్" అనగా ఇండియన్ కంపెనీల చట్టం, 1956 లోని సెక్షన్ 25 కింద లేదా కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 8 ప్రకారం నమోదు చేయబడిన సంస్థ; లేదా ఏదైనా అమలులో ఉన్న చట్టానికి అనుగుణంగా ఒక చారిటబుల్ సంస్థగా నమోదు

చేసినట్లుగా సర్టిఫికెట్ పొందినది; లేదా ఆదాయపు పన్ను చట్టం, 1961 సెక్షన్ 80G యొక్క ప్రయోజనాల కోసం ఆదాయ పన్ను శాఖ నుండి సర్టిఫికేట్ పొందిన ఏదైనా సంస్థ.

(v) "విశ్వవిద్యాలయం" అనగా కేంద్ర, రాష్ట్ర లేక ప్రొవిన్షియల్ యాక్ట్ ద్వారా స్థాపించబడినది లేదా మరియు విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమీషన్ యాక్ట్, 1956 (3 ఆఫ్ 1956) ప్రకారం స్థాపించబడినది.

**4. డినామినేషన్స్, సబ్స్క్రిప్షన్ (Subscription) పరిమితి మరియు జారీ ధర**

(i) బాండ్లు, ఒక గ్రాము, ఆ పై ఒకొక్క పూర్తి గ్రాము, బంగారంగా వ్యక్తీకరించబడతాయి.

ప్రతి ఆర్థిక సంవత్సరానికి కనీసం 1 గ్రా. నుంచి గరిష్ఠంగా 4 కి. గ్రా. వరకు ప్రతి వ్యక్తి, 4 కి. గ్రా. వరకు ఎచ్ యు ఎఫ్ (HUF), 20 కి. గ్రా. వరకు ప్రభుత్వం ద్వారా నోటిఫై చేయబడిన ట్రస్ట్స్ మరియు ఇతర సారూప్య సంస్థలు పెట్టుబడి చేయవచ్చు.

ఉమ్మడి పెట్టుబడిదార్ల విషయంలో ఈ పరిమితి, మొదటి దరఖాస్తు దారునికే వర్తిస్తుంది.

బాండ్ల ఆర్థిక సంవత్సర పరిమితి లో, ప్రభుత్వం నుండి ప్రారంభపు జారీ సమయంలో సబ్స్క్రైబ్ చేసిన వేర్వేరు ట్రాంచీలు, మరియు సెకండరీ మార్కెట్ నుంచి కొనుగోలు చేయబడిన బాండ్లు ఉంటాయి; మరియు

బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థలు అనుషంగికంగా (collateral) కలిగి ఉన్న హోల్డింగ్స్ పెట్టుబడుల పరిమితి లోకి రావు

(ii) పసిడి బాండ్స్ యొక్క నామమాత్ర విలువ భారత బులియన్ మరియు జ్యూయలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ ప్రచురించిన 999 స్వచ్ఛత యొక్క బంగారం ధర, బాండ్ల ధర, అంతక్రితం వారంలోని 3 వ్యాపార దినాలలో స్థిరంగా ఉన్న సాధారణ సగటు ధర ఆధారంగా, భారతదేశ రూపాయలలో నిర్ణయించబడుతుంది.

(iii) ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే పెట్టుబడిదారులకు నామమాత్ర విలువ కంటే గ్రాముకు 50 రూపాయల తక్కువగా పసిడి బాండ్ల ధర ఉంటుంది మరియు దరఖాస్తుదారుకు చెల్లింపు డిజిటల్ మోడ్ ద్వారా చేయబడుతుంది.

**5. పసిడి బాండ్స్ -సబ్స్క్రిప్షన్ కోసం దరఖాస్తు చేసుకునే ప్రక్రియ**

(i) బాండ్లలో పెట్టుబడికై, నిర్దేశించిన ఫారం ‘A’ లో, లేదా, దానికి దగ్గరగా సరిపోయే ఇతర ఫారంలో దరఖాస్తు చేయాలి. దీనిలో గ్రాముల్లో బంగారం విలువ, దరఖాస్తుదారుని పూర్తి పేరు, చిరునామా స్పష్టంగా తెలియజేయాలి. దరఖాస్తు స్వీకరించిన కార్యాలయం, ఫారం ‘B’ లో రశీదు జారీ చెయ్యాలి.

(ii) దరఖాస్తు ఫారంలో ఉన్న సూచనలలో పేర్కొన్న విధంగా ప్రతి దరఖాస్తుతో, సూచించిన అవసరమైన పత్రాలు జతచేయాలి.

(iii) సబ్ పేరా (i) కింద దరఖాస్తును అందుకున్నప్పుడు, దరఖాస్తు యొక్క అన్ని అవసరాలు నెరవేరితే, దరఖాస్తు స్వీకరించిన కార్యాలయం ఫారం ‘B’ లో రశీదు జారీ చెయ్యాలి.

(iv) అసంపూర్తి దరఖాస్తులు తిరస్కరించబడును.

**6. తేదీ మరియు పసిడి బాండ్స్ జారీ చేసే విధానం**

(i) బాండ్లు, భారత ప్రభుత్వ స్టాక్ రూపం లో, ఇచ్చిన వారంలో అందుకున్న దరఖాస్తుల కోసం వచ్చే వారం మొదటి వ్యాపార రోజున, ఫారం 'C' లో పేర్కొన్న విధంగా స్టాక్ సర్టిఫికేట్ రూపంలో జారీ చేయబడతాయి.

(ii) బాండ్లు డి-మ్యాట్ రూపం లోనికి మార్చుకోవచ్చు.

**7. సబ్స్క్రిప్షన్ అవధి**

ఈ పథకం కింద పసిడి బాండ్స్ యొక్క సబ్స్క్రిప్షన్ ప్రతి వారం సోమవారం నుండి బుధవారం వరకు (రెండు రోజులు కలిపి) అక్టోబర్ నుండి డిసెంబరు, 2017 వరకు చేయవచ్చు; మరియు

కేంద్ర ప్రభుత్వం ముందస్తు నోటీసుతో, పై పేర్కొన్న కాలానికి ముందు, ఏ సమయంలోనైనా పథకాన్ని నిలిపి వేయవచ్చు.

**8. జారీ చేసే సమయం**

పసిడి బాండ్స్ అక్టోబర్ 2017 నుండి డిసెంబర్ 2017 వరకు ప్రతి వారం, ఈ క్రింద సూచించిన విధంగా జారీ చేయబడతాయి.

| క్రమ సంఖ్య | సబ్స్క్రిప్షన్ తేదీ | జారీ తేదీ |
|---|---|---|
| 1 | అక్టోబర్ 09-11, 2017 | అక్టోబర్ 16, 2017 |
| 2 | అక్టోబర్ 16-18, 2017 | అక్టోబర్ 23, 2017 |
| 3 | అక్టోబర్ 23-25, 2017 | అక్టోబర్ 30, 2017 |
| 4 | అక్టోబర్ 30- నవంబర్ 01, 2017 | నవంబర్ 06, 2017 |
| 5 | నవంబర్ 06-08, 2017 | నవంబర్ 13, 2017 |
| 6 | నవంబర్ 13-15, 2017 | నవంబర్ 20, 2017 |
| 7 | నవంబర్ 20-22, 2017 | నవంబర్ 27, 2017 |
| 8 | నవంబర్ 27-29, 2017 | డిసెంబర్ 04, 2017 |
| 9 | డిసెంబర్ 04-06, 2017 | డిసెంబర్ 11, 2017 |
| 10 | డిసెంబర్ 11-13, 2017 | డిసెంబర్ 18, 2017 |
| 11 | డిసెంబర్ 18-20, 2017 | డిసెంబర్ 26, 2017 |
| 12 | డిసెంబర్ 26-27, 2017 | జనవరి 01, 2017 |

**9. వడ్డీ**

(i) పసిడి బాండ్స్ వడ్డీ, జారీ చేసిన తేదీ నుండి ప్రారంభమవుతుంది మరియు బాండ్ నామమాత్ర విలువపై సంవత్సరానికి 2.50% స్థిర రేటులో చెల్లించబడుతుంది.

(ii) అర్ధ సంవత్సర విరామాలలో వడ్డీ చెల్లించబడుతుంది మరియు గడువు పూర్తి అయిన తరువాత, చివరి వడ్డీతోబాటు అసలు కూడా చెల్లించబడుతుంది.

**10. స్వీకరించే కార్యాలయాలు**

ప్రత్యక్షంగా లేదా ఎజెంట్ ద్వారా దరఖాస్తులను స్వీకరించేందుకు, పసిడి బాండ్స్ స్వీకరించే కార్యాలయాలు అధికారం కలిగి ఉంటాయి

**11. చెల్లింపు మార్గాలు**

(i) పసిడి బాండ్లకు అన్ని చెల్లింపులు భారతదేశ రూపాయలలో నగదు (గరిష్టంగా 20,000/- వరకు) లేదా డిమాండ్ డ్రాఫ్ట్, లేదా చెక్ లేదా ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించవచ్చు.

(ii) చెక్, డ్రాఫ్ట్, ద్వారా చెల్లింపు చేయబడినప్పుడు, అది స్వీకరించే కార్యాలయంకు చెల్లింపబడేలా, తీసుకోవాలి.

**12. తిరిగి చెల్లింపు (రిడెంప్షన్):**

(i) బాండ్లు, జారీ చేసిన తేదీ నుండి ఎనిమిది సంవత్సరాల తరువాత తిరిగి చెల్లింపబడతాయి.

కాలపరిమితికి ముందే రిడెంప్షన్ కావాలనుకొంటే, జారీ చేసిన తేదీ నుండి అయిదు సంవత్సరాల తరువాత, వడ్డీ చెల్లింపు తేదీల్లో పొందవచ్చు.

(ii) బాండ్లపై నగదు తిరిగి పొందే ధర, అంతక్రితం వారం 999 స్వచ్ఛత గల బంగారం సామాన్య సగటు ముగింపు ధర ఆధారంగా, భారతదేశ రూపాయిల్లో నిర్ణయించబడుతుంది. భారత బులియన్ మరియు జ్యూయలర్స్ అసోసియేషన్ ప్రకటించిన ధర ప్రామాణికంగా తీసుకోబడుతుంది.

(iii) బాండ్ పరిపక్వత తేదీ గురించి ఆర్బిఐ / డిపాజిటరీ ఒక నెల ముందుగా పెట్టుబడిదారుడికి తెలియజేయాలి.

**13. చట్టబద్ధ ద్రవ్య నిష్పత్తికి (SLR) అర్హత**

బాండ్ల లో పెట్టుబడి, బ్యాంకుల యొక్క చట్టబద్ధ ద్రవ్య నిష్పత్తికి అర్హమైనవిగా పరిగణించబడతాయి.

**14. రుణ సౌకర్యం**

(i) బాండ్లను, రుణాలకు హామీగా జత చేసుకోవచ్చు.

(ii) రిజర్వ్ బ్యాంక్, సామాన్య బంగారం రుణాలపై కాలానుగతంగా విధించే మార్గదర్శకాలే ఈ బాండ్ల రుణం/విలువ నిష్పత్తి (లోన్-టు-వేల్యూ - LTV) కి కూడా వర్తిస్తాయి.

(iii) అధికృత బ్యాంకులు, బాండ్ల పై హక్కులను డిపాజిటరీలో నమోదుచేస్తాయి.

**15. పన్ను మదింపు**

బాండ్లపై ఆర్జించే వడ్డీపై, ఆదాయపన్ను చట్టం, 1961 (43 ఆఫ్ 1961) ప్రకారం, పన్ను విధించబడుతుంది. ఒక వ్యక్తికి ఈ బాండ్లను రిడెంప్షన్ చేయటానికి ఉత్పన్నమయ్యే మూలధన లాభాల పన్ను మినహాయించబడుతుంది. ఎవరికైనా బాండ్ బదిలీ నందలి ఉత్పన్నమయ్యే దీర్ఘకాల మూలధన ప్రయోజనాలకు, ఇండెక్స్ ప్రయోజనాలు అందించబడతాయి

**16. నామినేషన్**

డిసెంబర్ 1, 2007 నాటి భారత ప్రభుత్వ గెజిట్ (భాగం III, సెక్షన్ 4) లో ప్రచురించిన ప్రభుత్వ సెక్యూరిటీస్ చట్టం, 2006 (38 ఆఫ్ 2006) మరియు ప్రభుత్వ సెక్యూరిటిల

నిబంధనలు, 2007 కు అనుగుణంగా, నామినేషన్/లేక దాని రద్దు, ఫారం'D'/'E'ల ద్వారా చేయవలెను.

**17. బదలాయింపు (Transferability)**

డిసెంబర్ 1, 2007 నాటి భారత ప్రభుత్వ గెజిట్  భాగం)III, సెక్షన్ 4) లో ప్రచురించిన ప్రభుత్వ సెక్యూరిటీస్ చట్టం, 2006 (38 ఆఫ్ 2006) మరియు ప్రభుత్వ సెక్యూరిటిల నిబంధనలు, 2007 కు అనుగుణంగా, ఫారం 'F' నమూనాలోని లిఖితపూర్వక బదిలీపత్రం ద్వారా, బాండ్లను బదిలీ చేయవచ్చును

**18. పసిడి బాండ్ల అమ్మకం/కొనుగోలు లావాదేవీలు**

భారతీయ రిజర్వు బ్యాంకు ప్రకటించిన తేదీనుండి, బాండ్ల అమ్మకం/కొనుగోలు చేయవచ్చు.

**19. బాండ్ల జారీ పై కమిషన్:**

స్వీకరించిన పెట్టుబడి మొత్తంపై నూటికి ఒక్క రూపాయి కమిషన్ చెల్లించబడుతుంది. ఈ కమిషన్ మొత్తంలో 50% ప్రతినిధులు, ఉప ప్రతినిధులతో, వారి ద్వారా వచ్చిన వ్యాపారనికై, పంచుకోవలసి ఉంటుంది.

**20.** భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక వ్యవహారాల విభాగం, F.No.4 (13) W&M/2008, తేదీ అక్టోబర్ 8, 2008 లో వివరించిన ఇతర నియమ నిబంధనలు, ఈ బాండ్లకు వర్తిస్తాయి.

**భారత రాష్ట్రపతి యొక్క ఆర్డర్ ద్వారా**

**(ప్రశాంత్ గోయల్)**

**ఉమ్మడి కార్యదర్శి, భారత ప్రభుత్వం**

[ఎఫ్ .4 (25) - W & M / 2017]

న్యూఢిల్లీ

తేదీ: అక్టోబర్ 06, 2017